బెంచీలు లేకపోవడంతో చెట్ల కింద కూర్చున్న శిక్షణ పొందిన ఉపాధ్యాయులు

శిక్షణ టీచర్లకు తిప్పలు

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, జూన్ 11 : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ధన్‌గర్‌వాడీ ఉన్నత పాఠశాలలో టీచర్ ట్రైనింగ్ కోర్స్(డ్రాయింగ్, టైలరింగ్, మ్యూజిక్) శిక్షణ ఈ నెల 13తో ముగియనుండగా, మంగళవారం కళల ప్రదర్శన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచే కాకుండా దాదాపు 14 జిల్లాల నుంచి అభ్యర్థులు 600 మంది పాల్గొన్నారు. అయితే వీరికి సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఆ అభ్యర్థులంతా నేలపై, ఎండలో, చెట్ల నీడన వేచి ఉన్నారు. ప్రదర్శన పాఠశాలలో ఏర్పాటు చేసినా శిక్ష ణ పొందిన వారు కూర్చోడానికి బెంచీలు కూడా ఏర్పాటు చేయక పోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న పీసెట్ కన్వీనర్ రాజేశ్‌కుమార్

క్రీడలతోనే దేహదారుఢ్యం

కమాన్‌చౌరస్తా/ కొత్తపల్లి, జూన్ 11 : క్రీడలతోనే దేహదారుఢ్యం, శారీరక పటుత్వం లభిస్తాయని ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పీసెట్) కన్వీనర్ రాజేశ్‌కుమార్ తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ మైదానంలో మంగళవారం ఉదయం తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌ను రెండో రోజు ప్రారంభించి మాట్లాడారు. గతంతో పోలిస్తే పీ సెట్ అభ్యర్థులు శారీరక సామర్థ్య పరీక్షల్లో ప్రతిభ చాటుతున్నార న్నారు. రాష్ట్రంలో మొత్తం18 ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలున్నాయని, రెండో రోజు మొత్తం 470 మంది అభ్యర్థులు శారీరక సామర్థ్య పరీక్షల్లో పాల్గొన్నట్లు చెప్పారు. అనంతరం హాజరైన అభ్యర్థులకు 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, షాట్ పుట్, హై జంప్ తోపాటు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, క్రికెట్, తదితర క్రీడాంశాల్లో నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జే ప్రభాకర్‌రావు, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ నిజాముద్దీన్ మునవర్, యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ విజయ్ కుమార్, పీడీలు శ్రీధర్‌రావు, నాగేశ్వరరావు, బాలరాజు, పన్యాల శ్రీనాథ్‌రెడ్డి, ఏ రవీందర్, అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

వరికొయ్యలు కాలుస్తూ..

రాయికల్, జూన్ 11 : పొలంలో వరికొయ్యలను కాలుస్తుండగా మంటలు అంటుకుని ఓ రైతు ప్రాణాలు కోల్పోయాడు. ఎస్ఐ అజయ్ వివరాల ప్రకారం.. రాయికల్ పట్టణానికి చెందిన తోపారపు నడిపి భీమయ్య(68) సోమవారం తన పొలంలోని వరికొయ్యలకు కాల్చివేసేందుకు నిప్పు పెట్టాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ భీమయ్యకు మంటలు అంటుకోగా.. శరీరమంతా కాలిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. చుట్టపక్క రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో జగిత్యాల దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో భీమయ్య మంగళవారం మృతిచెందాడు. వినోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

సంక్షిప్త వార్తలు

హెబ్బే జలపాతంలో పడి హైదరాబాదీ దుర్మరణం

చిక్కమగళూరు (కర్ణాటక), జూన్ 11: కర్ణాటకలోని హెబ్బే జలపాతానికి విహారయాత్రకు వెళ్లిన హైదరాబాద్ యువకుడు ప్రమాదవశాత్తు అందులో పడి మరణించాడు. హైదరాబాద్‌కు చెందిన శ్రవణ్ (25) స్నేహితుడితో కలిసి కర్ణాటకకు విహారయాత్రకు వెళ్లాడు. సోమవారం బైక్‌ను రెంట్‌కు తీసుకొని కెమ్మనగుండి సమీపంలోని హెబ్బే జలపాతం వద్దకు వెళ్లారు. కొన్ని రోజులుగా వానలు పడుతుండంతో జలపాతం వద్ద ప్రవాహం ఉధృతంగా ఉన్నది. ఇద్దరికీ ఈత రానప్పటికీ సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నిస్తూ కాలుజారి నీటిలో పడిపోయారు. నీటిలో మునిగేంత లోతు లేనప్పటికీ కాలుజారినప్పుడు శ్రవణ్ తల బండరాయికి తగిలింది. తీవ్రంగా గాయపడిన శ్రవణ్‌ను సమీప ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు.

యెమెన్‌లో బోటు మునక.. 49 మంది మృతి

కైరో, జూన్ 11: యెమెన్ సముద్రతీరంలో వలస కార్మికుల (శరణార్థులు)బోటు ప్రమాదవశాత్తు మునిగిపోయింది. ఈ ప్రమాదంలో 49 మంది చనిపోగా, మరో 140 మంది గల్లంతైనట్టు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ వలసల సంస్థ మంగళవారం వెల్లడించింది. సోమాలియాలోని ఉత్తర తీరం నుంచి 260 మంది సోమాలిస్, ఇథియోపియన్లను తీసుకొని గల్ఫ్ ఆఫ్ ఎడెన్ మీదుగా బోటు బయలుదేరింది. 320 కిలోమీటర్ల సముద్ర ప్రయాణమార్గంలో బోటు యెమెన్ దక్షిణతీరంలో సోమవారం మునిగిపోయిందని ఆ సంస్థ తెలిపింది. ఇప్పటివరకు 71 మందిని రక్షించినట్టు పేర్కొన్నది.

విమాన ప్రమాదంలో మలావీ ఉపాధ్యక్షుడి మృతి

బ్లాంటైర్ (మలావీ), జూన్ 11: ఆఫ్రికా దేశం మలావీలో విమానం అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. ఆ విమానం పర్వత ప్రాంతంలో కుప్పకూలటంతో అందులో ప్రయాణిస్తున్న మలావీ ఉపాధ్యక్షుడు సహా 10 మంది దుర్మరణం చెందారు. విమాన ప్రమాదంలో ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా మృతిచెందారని దేశ అధ్యక్షుడు లజారస్ చక్వేరా మంగళవారం ప్రకటించారు. విమానం గల్లంతైన ప్రదేశాన్ని గుర్తించామని, శకలాల్లో ఎవరూ ప్రాణాలతో లేరని ఆయన వెల్లడించారు.

టిబెట్‌లో 30 ప్రాంతాలకు భారత్ కొత్త పేర్లు

న్యూఢిల్లీ, జూన్ 11: టిబెట్‌లో 30 ప్రాంతాలకు భారత ప్రభుత్వం కొత్త పేర్లను ఖరారు చేసింది. టిబెట్‌లోని 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, 4 నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం, ఓ భూభాగానికి.. పేర్ల మార్పును ఎన్డీయే సర్కార్ మంగళవారం ఆమోదించింది. చారిత్రక పరిశోధన, భారత్‌లో కలిసిపోయిన టిబెట్ అనుబంధ ప్రాంతం ఆధారంగా ఈ పేర్లను మార్చుతున్నట్టు భారత్ తాజాగా పేర్కొన్నది. దీనిని పరిగణనలోకి తీసుకొని భారత సైన్యం త్వరలో సరిహద్దు మ్యాప్‌లను విడుదల చేయనున్నది. అరుణాచల్‌పై చైనా మ్యాప్‌లు విడుదల చేయటానికి దీటుగా భారత్ ఈ చర్యను చేపట్టినట్టు తెలుస్తున్నది.

పెరిగిన షెన్‌జెన్ వీసా ఫీజు

న్యూఢిల్లీ, జూన్ 11: పెరిగిన షెన్‌జెన్ వీసా ఫీజు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ వీసా ద్వారా యూరోపియన్ యూనియన్(ఈయూ)లోని 29పైగా దేశాలకు వీసా లేకుండా ప్రయాణించవచ్చు. తాజా పెంపు ప్రకారం పెద్దలు రూ.7,267–8,175; పిల్లలు రూ.3,633–4,087 ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. యూకే, యూఎస్, ఆస్ట్రేలియా దేశాలు వసూలు చేసే వీసా ఫీజులతో పోలిస్తే తాము పెంచిన వీసా ఫీజులు తక్కువేనని ఈయూ తెలిపింది. షెన్‌జెన్ వీసా ద్వారా ఆరు నెలలలోపు ఒకసారి 90 రోజులపాటు ఈయూ దేశాల్లో బస చేయవచ్చు. ఈ వీసా కేవలం పర్యాటకులకు, కుటుంబ సందర్శనలకు మాత్రమే వర్తిస్తుంది. ఈయూలో ఉద్యోగాలు చేసేవారికి వర్తించదు. ఐర్లాండ్, సైప్రస్ మినహాయించి మిగతా అన్ని ఈయూ సభ్య దేశాల్లో షెన్‌జెన్ వీసా చెల్లుబాటు అవుతుంది. ఈయూలో లేని నార్వే, స్విట్జర్లాండ్, ఐస్‌ల్యాండ్, లిచెన్‌స్టీన్ దేశాల్లో సైతం ఈ వీసాను అనుమతిస్తారు.

అమెరికా నగరాలకు భూకంపాల ముప్పు

న్యూయార్క్, జూన్ 11: అమెరికాలోని ప్రధాన నగరాలకు భారీ భూకంపాల ముప్పు పొంచివుందని తాజా అధ్యయనం హెచ్చరించింది. భూమిపై అత్యంత శక్తివంతమైన భూకంపాలు ఏర్పడుతున్న 'కాస్కాడియా సబ్‌డక్షన్ జోన్' (సీఎస్‌జెడ్)పై పరిశోధన జరిపిన సైంటిస్టులు ఈ విషయాన్ని వెల్లడించారు. 'సీఎస్‌జెడ్'లో వచ్చే భూకంపాలు.. తీర ప్రాంతంలో 100 అడుగుల ఎత్తులో సునామీలు ఏర్పడటానికి దారితీస్తాయి. అమెరికాలోని ఉత్తర కాలిఫోర్నియా నుంచి కెనడాలోని బ్రిటిష్ కొలంబియా వరకు విస్తరించిన భౌగోళిక ప్రాంతాన్ని సైంటిస్టులు 'కాస్కాడియా సబ్‌డక్షన్' (సీఎస్‌జెడ్)గా పేర్కొన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భూకంపాలు, సునామీలు సంభవించే ప్రాంతంగా సైంటిస్టులు చెబుతున్నారు.

బడి బస్సు భద్రమేనా?

- పూర్తయిన వేసవి సెలవులు • నేటి నుంచే పాఠశాలలు పునర్‌ప్రారంభం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,634 స్కూల్ బస్సులు
- ఇప్పటివరకు కొన్నింటికే ఫిట్‌నెస్ పరీక్షలు

వేసవి సెలవులు పూర్తికావడంతో బుధవారం(నేటి) నుంచి పాఠశాలలు పునర్ ప్రారంభంకానున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు గ్రామాలు, పట్టణాల నుంచి పిల్లలను స్కూల్‌కు తరలించేందుకు బస్సులను వినియోగిస్తుంటారు. ఈ స్కూల్ బస్సులకు రవాణాశాఖ కార్యాలయాల్లో ఫిట్‌నెస్ కండిషన్‌తోపాటు ఇతర పత్రాలను ప్రతి ఏడాది చేయించుకోవాల్సి ఉంటుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,634 స్కూల్ బస్సులు ఉండగా, ఇప్పటి వరకు 959 బస్సులకు మాత్రమే ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తయ్యాయి. కాగా, మిగతా 675 బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయాల్సి ఉన్నది.

స్కూల్ బస్ ఫిట్‌నెస్‌ను పరీక్షిస్తున్న సిబ్బంది

తిమ్మాపూర్, జూన్11 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 1,634 స్కూల్ బస్సులు రోడ్ల మీద తిరుగుతున్నాయి. కానీ సోమవారం సాయంత్రం వరకు కూడా చాలా పాఠశాలల బస్సులు రవాణాశాఖ కార్యాలయంలో ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకోలేదు. కరీంనగర్ జిల్లాలో 783బస్సులు ఉండగా, 495మాత్రమే ఫిట్‌నెస్ చెక్ చేయించగా, ఇంకా 288బస్సుల కండిషన్ పరీక్షించాల్సి ఉన్నది. పెద్దపల్లి జిల్లాలో 237బస్సులకు గానూ కేవలం 82బస్సులు కండిషన్‌లో ఉండగా, మిగతా 155బస్సులు పరీక్షించాలి. జగిత్యాల జిల్లాలో 464బస్సులకు గానూ 308కండిషన్‌లో ఉండగా, మరో 156 రవాణాశాఖ కార్యాలయానికి రావాల్సి ఉన్నది. రాజన్నసిరిసిల్ల జిల్లాలో 150బస్సులకు గానూ 74కండిషన్ పరీక్షలు పూర్తి కాగా, మిగతా 76 బస్సులకు ఫిట్‌నెస్ పూర్తి చేసుకోవాల్సి ఉన్నది. కాగా, పాఠశాలల బస్సులను ఆయా జిల్లా రవాణాశాఖ కార్యాలయలకు తీసుకెళ్తే.. రవాణాశాఖ అధికారి బస్సును క్షుణ్ణంగా పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ అందజేస్తారు. ఆ సర్టిఫికెట్ ఏడాదిపాటు పని చేస్తుంది.

ప్రత్యేక నిబంధనలివే..

- బస్సుపై విద్యా సంస్థ పేరు, టెలిఫోన్ నంబర్, మొబైల్ నంబర్ పూర్తి చిరునామాతో బస్సు ఎడమ వైపున, ముందు భాగంలో స్పష్టంగా కనిపించేలా రాయాలి.
- ప్రతి బస్సులో అత్యవసర ద్వారం ఏర్పాటు చేయాలి. దానిపై స్పష్టంగా కనిపించేలా అత్యవసర ద్వారం అని రాసి ఉంచాలి.
- ప్రతి బస్సులో అవసరమైన మందులు, పరికరాలతో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచాలి.
- బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల పేర్లు, తరగతులు, ఇండ్ల చిరునామాలతో ఓ పట్టిక రూపొందించాలి.
- విద్యార్థులు బస్సులోకి ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు స్పష్టంగా కనిపించేలా కన్వెర్స్ క్రాస్ వ్యూ అద్దాలు అమర్చాలి.
- బస్సులో అగ్నిమాపక పరికరం అందుబాటులో ఉంచాలి. తలుపులకు సురక్షిత లాకింగ్ సిస్టమ్లో అమర్చాలి.
- బస్సులో సీటింగ్ కెపాసిటీ కన్నా.. ఎక్కువ మంది విద్యార్థులను తీసుకెళ్లొద్దు.
- బస్సు ఎక్కేటప్పుడు.. దిగేటప్పుడు పట్టుకునేందుకు వీలుగా మెట్లకు సమాంతరంగా రెయిలింగ్ ఏర్పాటు చేయాలి.
- బస్సు డ్రైవర్ వయస్సు 60ఏండ్లు మించి ఉండరాదు.
- డ్రైవర్‌ను నియమించే ముందు విద్యాసంస్థ యాజమాన్యం లైసెన్స్ ఇతర పత్రాలు, ఆరోగ్య రికార్డులు, పరిశీలించాలి.
- డ్రైవర్‌కు పాఠశాల వాహనాన్ని కనీసం ఐదేండ్లు నడిపిన అనుభవం ఉండాలి. ప్రతి బస్సులో ఒక అటెండర్ ఉండాలి.
- బస్సు ఇంజిన్, ఇతర పరికరాలు, లైటింగ్ సామర్థ్యం సరిగా ఉండేలా చూసుకోవాలి.
- ఏడాదికోసారి రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే రిఫ్రెసర్ ట్రైనింగ్ కోర్సుల్లో బస్ డ్రైవర్లు పాల్గొనాలి.

కఠిన చర్యలు తీసుకుంటాం

పాఠశాలలు పునర్‌ప్రారంభం అవుతున్నందున రోడ్డు మీద తిరిగే ప్రతి బస్సుకు ఫిట్‌నెస్ పరీక్షలు తప్పకుండా చేయించాలి. ఒకవేళ కండిషన్ లేని వాహనం పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇక నుంచి బస్సులపై ప్రత్యేక నిఘా పెడుతాం. నిబంధనలు పాటించని వాటిని సీజ్‌చేస్తాం. ఫిట్‌నెస్ చేయించని స్కూల్ యాజమాన్యాలకు నోటీసులు ఇస్తాం. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పిల్లలను పంపించే బస్సు కండిషన్‌ను చూడాలి.

- పురుషోత్తం, రవాణాశాఖ ఉపకమిషనర్ (ఉమ్మడి కరీంనగర్ జిల్లా)

అన్న బిడ్డ పుట్టెంట్రుకలకు వచ్చి..

- గుండెపోటుతో యువకుడి మృతి
- వేములవాడలో ఘటన.. జనగామలో విషాదం

వినయ్‌కుమార్ (ఫైల్)

వేములవాడ, జూన్ 11: అన్న బిడ్డ పుట్టెంట్రుకల కోసం వేములవాడకు వచ్చిన ఓ యువకుడు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. బాధిత కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన బొట్ల ఇస్తారి–లక్ష్మి దంపతులు సోమవారం కుటుంబ సభ్యులతో వేములవాడ రాజన్న సన్నిధికి వచ్చారు. పెద్ద కొడుకు కూతురి పుట్టెంట్రుకలను సమర్పించిన తర్వాత స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. చిన్న కొడుకు వినయ్‌కుమార్ (23) మంగళవారం ఉదయం చాతిలో నొప్పిగా ఉందని తల్లి లక్ష్మి చెప్పడంతో ఆమె జండుబామ్ రాసింది. తర్వాత వారు బద్ది పోచమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు వెళ్లారు. అయితే వినయ్‌కి మళ్లీ నొప్పి తీవ్రం కావడంతో టాబ్లెట్ కొనుక్కుందామని మెడికల్ షాప్ వద్దకు వెళ్లి అక్కడే పడిపోయాడు. దీంతో మెడికల్ షాపు నిర్వాహకులు వెంటనే వినయ్‌కుమార్ సెల్ సాయంతో అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వెంటనే వేములవాడ ఏరియా దవాఖానకు తరలించగా, వినయ్‌కుమార్ అప్పటికే గుండెపోటుతో మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారు. వినయ్‌కుమార్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసే కొడుకు ఇలా చనిపోవడంతో తల్లిదండ్రుల కన్నీరుమున్నీరుగా రోదించారు. తర్వాత స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకెళ్లడంతో జనగామలో విషాదం నెలకొన్నది.



ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జూన్ 11 : గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 18 లోపు http://forms.gle/YuTAbQzvohquEaqx6 అనే వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం, సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, రెండు ఫొటోలు జతచేసి కలెక్టరేట్‌లోని జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

ఎంఆర్ఐ పరీక్ష ఇక చౌక

- 18 లక్షలకే స్కానింగ్ యంత్రం
- హాంకాంగ్ శాస్త్రవేత్తల అభివృద్ధి
- తగ్గనున్న ఎంఆర్ఐ స్కాన్ ధర

బెంగళూరు, జూన్ 11: హాంకాంగ్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తల బృందం చౌకైన మాగ్నెటిక్ రెసోనెన్స్ ఇమేజింగ్(ఎంఆర్ఐ) యంత్రాన్ని తయారుచేసింది. ఇప్పుడు వినియోగంలో ఉన్న ఎంఆర్ఐ యంత్రాలతో పోలిస్తే దాదాపు 50 రెట్లు తక్కువ ధరకే దీన్ని తయారుచేసే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ యంత్రం అందుబాటులోకి వస్తే ఎంఆర్ఐ స్కానింగ్ ధర కూడా భారీగా తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం అత్యంత ఖరీదైన వైద్య పరీక్షల్లో ఎంఆర్ఐ స్కానింగ్ ఒకటి. గుండె, మెదడు, ఎముకల సంబంధ సమస్యలను తెలుసుకోవడానికి, క్యాన్సర్లను గుర్తించడానికి వైద్యులు ఎక్కువగా పేషెంట్లకు ఎంఆర్ఐ స్కానింగ్ చేయిస్తారు. ఎంఆర్ఐ చేయించడానికి దాదాపుగా రూ.7 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చు అవుతుంది. కొన్నిచోట్ల ఇంతకంటే తక్కువ ధరకు చేస్తున్నప్పటికీ ఇందుకోసం వెయిటింగ్ పీరియడ్ ఎక్కువగా ఉంటుంది. ఎంఆర్ఐ పరీక్షకు ఇంత ఎక్కువ ధర ఉండటానికి ప్రధాన కారణం ఈ పరీక్ష చేసే యంత్రం ఖరీదైనది కావడమే. మన దేశంలో 3–టీ ఎంఆర్ఐ మెషీన్ ధర దాదాపుగా రూ.9 కోట్ల నుంచి రూ.13 కోట్ల వరకు ఉంటుంది. దీనికి అవసరమైన సదుపాయాల కోసం మరింత ఖర్చు అవుతుంది. ఇంత భారీ ధర పెట్టి ఎంఆర్ఐ యంత్రం కొనుగోలు చేయడం వల్ల పరీక్షకు సైతం ఎక్కువగా ధర వసూలు చేస్తున్నారు.

ధర తక్కువ.. నిర్వహణ సులభం

ధర ఎక్కువగా ఉండటం వల్ల పేదలు అవసరమైనప్పుడు ఎంఆర్ఐ పరీక్ష చేయించుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన హాంకాంగ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని తయారుచేశారు. దీని ధర దాదాపు 22 వేల డాలర్లు ఉంటుంది. భారతీయ కరెన్సీలో ఇది రూ.18.4 లక్షలు. తక్కువ సామర్థ్యం గల 0.05 టెస్లా(టీ) అయస్కాంతాలతో ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని తయారుచేశారు. సాధారణ ఎంఆర్ఐ యంత్రాన్ని ప్రత్యేక రక్షణ కలిగిన గదిలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇందులోని అయస్కాంతాలను చల్లబరిచేందుకు లిక్విడ్ హీలియం వాడతారు. దీనికి విద్యుత్తు సదుపాయం కూడా వేరుగా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని మాత్రం సాధారణ గదిలోనే ఏర్పాటు చేయవచ్చని, దీనికి హీలియం కూలెంట్ అవసరం లేదని, మామూలు విద్యుత్తు ఔట్‌లెట్‌తోనే వినియోగించవచ్చని శాస్త్రవేత్త డాక్టర్ ఎడ్‌వూ తెలిపారు. దీని ధర తక్కువ అని, నిర్వహణ సులభమని, విద్యుత్తు వినియోగం కూడా తక్కువేనని తెలిపారు. అయితే, 3టీ ఎంఆర్ఐ యంత్రంతో పోలిస్తే ఈ 0.05టీ ఎంఆర్‌టీ యంత్రంలో ఇమేజ్ నాణ్యత తక్కువగా ఉంటుందని పలువురు వైద్యులు అభిప్రాయపడుతున్నారు. దీనికి పరిష్కారంగా ఏఐని వినియోగిస్తున్నామని, ఏఐ ద్వారా ఇమేజ్ నాణ్యతను పెంచొచ్చని ఎడ్‌వూ చెప్పున్నారు.

కన్నడ నటుడు దర్శన్ అరెస్ట్

- హత్య కేసులో అదుపులోకి
- నటి పవిత్ర గౌడ కూడా అరెస్ట్
- పవిత్రపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని హత్య చేసినట్టు ఆరోపణలు

బెంగళూరు, జూన్ 11: ప్రముఖ కన్నడ నటుడు దర్శన్ తూగుదీప ఓ హత్య కేసులో అరెస్ట్ అయ్యారు. తన సహచర నటి పవిత్ర గౌడపై అనుచిత వ్యాఖ్యలు చేశాడన్న కోపంతో రేణుకాస్వామి అనే వ్యక్తిని హత్య చేశాడన్న ఆరోపణలపై ఛాలెంజింగ్ స్టార్‌గా పేరొందిన దర్శన్‌ను మంగళవారం పోలీసులు మైసూరులోని ఒక హోటల్‌లో అరెస్ట్ చేశారు. ఈ కేసులో నటి పవిత్రతోపాటు మరో 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని బెంగళూరు మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా ఆరు రోజుల పోలీస్ కస్టడీ విధించారు. ఒక ఫార్మా కంపెనీలో పనిచేస్తున్న రేణుకాస్వామి.. సామాజిక మాధ్యమంలో నటి పవిత్రా గౌడపై అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేయడంతో అతడిని హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

హత్య చేసి.. మురికి కాల్వలో పడేసి..

ఈ నెల 9న స్వామి మృతదేహం దొరికింది. కామాక్షి పాలస్య పోలీస్ స్టేషన్ పరిధిలోని పత్తంగెరెలోని ఒక షెడ్‌లో రేణుకాస్వామిని హత్య చేసి, మృతదేహాన్ని ఒక మురికి నీటి డ్రెయిన్‌లో పడేశారు. పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్, ఇతర సాంకేతిక ఆధారాలతో అనుమానితులు 11 మందిని అరెస్ట్ చేశారు. వారి స్టేట్‌మెంట్‌లు ఆధారంగా దర్శన్, పవిత్రలను మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ హత్యలో దర్శన్ నేరుగా పాల్గొన్నారా? లేక హత్య కుట్రలో భాగస్వామిగా ఉన్నారా? అన్నది దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కరియా, క్రాంతివీర, సంగొల్లి రాయన్న, నవగ్రహ, సారథి, మెజిస్టిక్, బుల్‌బుల్ వంటి విజయవంతమైన చిత్రాల్లో దర్శన్ నటించారు. అరెస్టు నేపథ్యంలో దర్శన్ ఇంటి వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అక్రమ తుపాకీ కేసులో బైడెన్ కుమారుడు దోషి

దేశాధ్యక్షుడి కొడుక్కి శిక్ష పడటం ఇదే తొలిసారి



న్యూయార్క్, జూన్ 11: అక్రమంగా తుపాకీని కలిగి ఉన్నాడన్న ఆరోపణలకు సంబంధించిన మూడు కేసుల్లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌ను న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. అయితే అతనికి విధించే శిక్షను ఇంకా ప్రకటించ లేదు. సాధారణంగా దోషిగా నిర్ధారించిన 120 రోజుల్లో నిందితుడికి శిక్ష విధిస్తారు. కాగా, ఒక దేశ అధ్యక్షుడి కుమారుడికి కేసులో శిక్ష పడటం అమెరికా చరిత్రలో ఇదే ప్రథమం. మారణాయుధం కొనేటప్పుడు తన దగ్గర ఉన్న మాదకద్రవ్యం గురించి అబద్ధం చెప్పాడని హంటర్ బైడెన్‌పై మొదటి అభియోగం. ఈ కేసులో అతడు 10 ఏండ్ల పాటు శిక్షను ఎదుర్కొనే అవకాశం ఉంది. అలాగే రెండో కేసులో ఐదేండ్లు, మూడో కేసులో మరో పదేండ్లు శిక్ష పడవచ్చు. అయితే న్యాయస్థానం ఇచ్చే ఏ తీర్పునైనా అంగీకరిస్తానని, న్యాయవ్యవస్థను గౌరవిస్తానని జో బైడెన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

SUPER HIT.. నేడే చూడండి

ఏఎంబి - గచ్చిబౌలి 10.55 AM
ఏఏఏ - అమీర్‌పేట్ 10.55AM
లక్ష్మీకళ - మూసాపేట్ 10.20PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.50PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.30AM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 4.25PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.10PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.20AM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.10AM
PVR ప్రెస్టన్ ప్రైమ్ ఎ/సి - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.10AM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
Cinépolis లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 2.35PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ ఎ/సి- శాలిబండ
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.00AM
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.00AM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
పివిఆర్ యస్2 - వరంగల్
SVC సినిమాస్ - మంచిర్యాల
ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా ఎ/సి - కరీంనగర్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
SVC సినిమాస్ ఎ/సి - గద్వాల్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్
తాక్కూరి 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 2.00PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనగూడ 5.00PM
INOX ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ
INOX సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 2.00PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.40PM
AMR ఎఎంఆర్ ఎ/సి- మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్ ఎ/సి - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.30PM
TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
సినీప్లానెట్ - కొంపల్లి 10.45PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
జెపి - చందానగర్ 1.35PM
షా కాంప్లెక్స్ - చింతల్
ASIAN cine సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.35PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.45PM
జిపిఆర్ - కూకట్‌పల్లి
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
విష్ణురామ్ 70 ఎ/సి - కోదాడ
జిహెచ్‌ఆర్ 70 ఎ/సి - కోదాడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
ఏషియన్ గీతా - నిజామాబాద్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
మిరాజ్ ఎ/సి - రాయచూర్
GLOBAL CINEMAS LLP